క్లుప్తంగా

అర్థవీడులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

అర్థవీడు (బేస్తవారిపేట): మండలంలోని అర్ధవీడు ఎస్సీ కాలనీ, నారాయణపల్లె, దొనకొండ గ్రామాల్లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు కోమలారెడ్డి, సిస్టర్ అరుణారెడ్డిలు మంగళవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచిందని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పోతిరెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ వసంతమ్మ, నాయకులు జిలానీ, రబ్బానీ, పీవీ రంగారెడ్డి, పుల్లారెడ్డి, మౌలాలీ, మాబువలి, నాయక్, చిన్న వెంకటయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘన



టీడీపీ కండువా కప్పుకున్న పారిశుధ్య కార్మికుడు ఓబయ్య

గిద్దలూరు రూరల్: మండలంలోని గడికోటలో పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న దండు ఓబయ్య టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి స్వగృహంలో రెండు రోజుల క్రితం ఆయన్ను కలిసి పార్టీ కండువా కప్పుకుని ప్రచారంలో పాల్గొంటున్నాడు. అదే తరహాలో ముండ్లపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ రేషన్ డీలర్ రఘుపతి దశరథ్ మంగళవారం ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని, టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని పట్టణంలోని వేంకటేశ్వరకాలనీలో ఓ నివాస గృహంలో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని టీడీపీకి మద్దతుగా తిరుగుతున్నాడు. గ్రామ పంచాయతీ ఉద్యోగిగా ఒకరు, మరొకరు డీలర్‌గా ఉంటూ టీడీపీకి చెందిన కార్యక్రమాల్లో పాల్గొనడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



టీడీపీ అభ్యర్థులతో రేషన్ డీలర్

మళ్లీ సీఎంగా జగనన్నను ఆశీర్వదించాలి

● గొట్లగట్టులో ఉత్సాహంగా సాగిన ఎమ్మెల్యే అన్నా ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు గుమ్మడి కాయలతో హారతులు పడుతున్న మహిళలు

కొనకనమిట్ల: రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు రానున్న రోజుల్లో ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. మండలంలోని గొట్లగట్టు, నాయుడుపేట ఎస్సీ కాలనీ, నాయుడుపేట, వెలుగొండ్రాయునిపల్లి ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మండల పార్టీ నాయకులకు స్థానిక పార్టీ నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు, ఉడుముల కాశిరెడ్డి, గాడి కోనేటిరెడ్డి, ఉప్పుటూరి పెదవెంకటయ్య, నాగం వెంకటేశ్వర్లు, నాగం ప్రసాద్, పోలసాని నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో మహిళలు గుమ్మడి కాయలతో హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. అన్నా మాట్లాడుతూ ఈ ఎన్నికలు వచ్చే ఐదేళ్లల్లో రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించేవని స్పష్టం చేశారు. 58 నెలలు పాలించిన సీఎం జగన్ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. 14 ఏళ్ల సీఎం ఉన్న చంద్రబాబు నాయుడు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటైనా ఉందా.. అని అన్నా ప్రశ్నించారు. జిల్లా సర్వోతోముఖాభివృద్ధికి సీఎం జగన్ తోడ్పాటు అందించారని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేశారని చెప్పారు. ప్రజలందరూ మరోసారి వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం అభ్యర్థినైనా తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత యువ నాయకులు ధనంకుల విష్ణు యాదవ్, మంత్రి శ్రీను, సంపతి పవన్ ఆధ్వర్యంలో యువత మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. అన్నా వెల్‌కమ్ అంటూ 20 కేజీల కేక్ కట్ చేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనానాయణరెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు మంచికల కోటేశ్వరరావు, కోంద్రు వెంటేశ్వర్లు, దారా నాగేశ్వరరావు, పలస చెన్నకేశవులు, కమలయ్య, డేవిడ్, అనిల్, కట్టా రమణయ్య, కోటపాటి వెంకట కొండయ్య, మాజీ సర్పంచ్‌లు నాగం బాలగురవయ్య, బత్తుల మాలకొండయ్య, దారకమల్లి వెంకటేశ్వర్లు, మోరబోయిన మాలకొండయ్య పాల్గొన్నారు.



రాచర్లలో ఎమ్మెల్యే కేపీకి ఘన స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

వైఎస్సార్ సీపీతోనే పేదలకు భరోసా

● గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి

రాచర్ల: వైఎస్సార్ సీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా లభించిందని.. మరింత మేలు జరగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి కోరారు. మండలంలోని రాచర్ల ఫారం గ్రామం నుంచి ఆయన ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. రాచర్ల, గౌతవరం, అనుములపల్లె, జేపీ చెరువు, చోళ్లవీడు, చినగానిపల్లె, ఆకవీడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి గజమాలలతో ఘన స్వాగతం లభించింది. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చాడంటే తప్పకుండా చేసి చూపిస్తారన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని కోరుతున్న దమ్మున్న నాయకుడు జగనన్న అని పేర్కొన్నారు. 5 సంవత్సరాల పాలనలో ప్రతి పంచాయతీల్లో సచివాలయం, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వైద్య సేవలను అందిస్తున్నారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేపీ నాగార్జునరెడ్డి కోరారు. ఎంపీపీ షేక్ ఖాశింబీ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, వైస్ ఎంపీపీ చిట్టెం ఎలీశమ్మ, మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్‌భూపాల్‌రెడ్డి కుమారుడు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రాచర్ల, గౌతవరం, అనుములపల్లె, జేపీ చెరువు, చినగానిపల్లె, చోళ్లవీడు, ఆకవీడు సర్పంచ్‌లు సగినాల రాయలమ్మ, లక్ష్మీదేవి, రమేష్, షేక్ ఖాశింబీ, పగడాల రమేష్, గోతం నారాయణ, తలపాటి దేవదానం, ఎంపీటీసీలు సుబ్బారాయుడు, యేలం వెంకటరాజేశ్వరి, నందం రవి, పోతిరెడ్డి విమలాదేవి, మాజీ సర్పంచ్‌లు సూర పాండురంగారెడ్డి, ముత్యాల మధుసూదన్‌రావు, రామకృష్ణరెడ్డి, సాదుల పాపిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మునాఫ్, సూర స్వామిరంగారెడ్డి, డి.పీరయ్య, షేక్ మౌలాలీ, యల్లా రంగస్వామి, మార్తోట మురళి, బద్దెటి ప్రవీణ్‌కుమార్, సగినాల సాయిలు, పోతిరెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికల జోరు



నాగేశ్వరరావు, వేణులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



వార్డు సభ్యుడు రామయ్యకు వైఎస్సార్ సీపీ కండువా వేస్తున్న అన్నా



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న టీడీపీ కార్యకర్తలు

బేస్తవారిపేట: మండలంలోని జేసీ అగ్రహారానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో ప్రజల్లో పార్టీ పట్ల విశ్వసనీయత గణనీయంగా పెరిగిందన్నారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీటీసీ చిలకల బాలరంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ దప్పిలి రామచంద్రారెడ్డి, సర్పంచ్ మేకల రాజేశ్వరి, మాజీ సర్పంచ్‌లు బుగ్గారెడ్డి, నర్రా సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. మండంలోని గొట్లగట్టు గ్రామంలో 35 ఏళ్లుగా టీడీపీలో ఉన్న ఆర్యవైశ్య సంఘ నాయకులు చీతిరాల నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గొట్లగట్టు రజక సంఘం యువత రేణిమడుగు వేణు, రేణిమడుగు పవన్‌లు 5 కుటుంబాలతో పార్టీలో చేరారు. నాయుడుపేట ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ వార్డు సభ్యుడు పులుకూరి రామయ్య తన అనుచరులు 10 కుటుంబాలతో టీడీపీని వీడి అన్నా సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గార్లదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దూదేకుల నాగూల్‌మీరా టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. నాగూల్‌మీరాకు వైఎస్సార్ సీపీ నాయకులు పెంచికల కాశయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆర్యవైశ్య ప్రముఖులు చీతిరాల నాగేశ్వరరావు అన్నారు.

కంభం: కంభం పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో మంగళవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీని వీడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కృష్ణమోహన్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలి

● మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ



ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ

మార్కాపురం: ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ బజారు, రామలక్ష్మమ్మ వీధి, మెయిన్ బజారు, కాలేజీ రోడ్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులను మార్చే సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలన్నా.. ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ ఉండాలన్నా.. కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు ఉచితంగా లభించాలన్నా మళ్లీ సీఎంగా జగనన్ననే గెలిపించుకోవాలన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో మార్కాపురం పట్టణం అన్నీ విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ప్రధానంగా మార్కాపురం సమీపంలో 475 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందని, దీనితో పాటు 2 కోట్ల రూపాయలతో షాదీఖానా నిర్మాణం జరుగుతోందన్నారు. అంబేద్కర్ భవన్, బీసీ భవన్ మంజూరయ్యాయన్నారు. పట్టణ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాతో పాటు ఇడుపూరు 1,2,లలో పక్కా గృహాల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్బన్ హెల్త్ సెంటరు నిర్మాణం జరిగినట్లు తెలిపారు. కష్టాల్లో ఉండేవారిని ఆదుకునే అన్నా రాంబాబును, దైవ భక్తుడైన డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని చైర్మన్ బాలమురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కాళ్ల ఆది, రాంబాబు, ప్రసాద్, రాఘవేంద్ర, అనీల్, రామడుగు సుబ్రహ్మణ్యం ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ విజయం కోసం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల, మునగపాడు, సిద్ధవరం సచివాలయ పరిదిలోని 30 మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలు చేసి ఎంపీడీఓ సుగుణమ్మకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఇప్పటి వరకు 150 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీఓ స్పష్టం చేశారు. మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయం కోసం జగనన్న సైనికుల్లాగా తాము పనిచేస్తామని రాజీనామాలు చేసిన వలంటీర్లు వెల్లడించారు.

కంభం: మండలంలో ఏడుగురు గ్రామ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్‌వలి తెలిపారు. హజరత్‌గూడెం పంచాయతీ పరిధిలో నలుగురు, కందులాపురం-3 సచివాలయం పరిధిలో ఇద్దరు, కంభం-3 సచివాలయం పరిధిలో ఒకరు రాజీనామా చేశారు. తమ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు వలంటీర్లు తెలిపారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు



ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న దొడ్డ భాగ్యలక్ష్మి

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు బంగారు భవిష్యత్తు వస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం రాత్రి 8వ వార్డు పరిధిలో కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ పేద ప్రజల తలరాత మార్చి వారు ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో వారికంటూ హోదా, గుర్తింపు తెచ్చిన గొప్పవ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. మహిళల పేరుమీదే ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు వారికి చేయూత, ఆసరా, సున్నా వడ్డీ రుణాలు ఇచ్చారన్నారు. ప్రతి మహిళా తన పిల్లలను బాగా చదివించుకునేందుకు ఐదేళ్లుగా అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, వసతి దీవెన, విద్యా దీవెన పథకాలను అమలు చేసి పేద ప్రజలకు ఇంగ్లిష్ మీడియాన్ని అందించారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి వ్యక్తి ఒక ఓటు తనకు, మరో ఓటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వేయాలన్నారు. కౌన్సిలర్ భాగ్యలక్ష్మి నాగిరెడ్డి వార్డు అభివృద్ధి చేశారనీ, ఇంకా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. 8వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ, పార్టీ నాయకులు గొలమారి శ్రీను, జానీ, ఆసిఫ్, యల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబును సన్మానించారు.

అన్నాతోనే మార్కాపురం అభివృద్ధి సాధ్యం



పాంప్లేట్ అందిస్తున్న అన్నా కృష్ణచైతన్య

మార్కాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల సహకారంతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు తాను గెలిచిన వెంటనే మార్కాపురం నియోజకవర్గాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేసి చూపిస్తాడని అన్నా కృష్ణచైతన్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం వేములకోట పంచాయతీలోని వేములపేట, కొట్టాలపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా రాంబాబు అంటే పశ్చిమ ప్రకాశంలో తెలియని వ్యక్తి లేడని, ప్రధానంగా 20 ఏళ్ల క్రితమే మార్కాపురం పట్టణంలో తీవ్ర కరువు పరిస్థితులున్నప్పుడు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసిన ఘనత ఆయనదేనని, అప్పట్లోనే అన్నా సుబ్బరంగయ్య, ధనలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఉచిత అంబులెన్స్ కూడా అందుబాటులోనికి తెచ్చారన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్‌గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, సర్పంచ్ జి.రమాదేవి గురవయ్య, ఎంపీటీసీ వీరయ్య, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవులయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు జంకె మోహన్‌రెడ్డి, చాగంటి వెంకటనారాయణరెడ్డి, గుండారెడ్డి లక్ష్మీరెడ్డి, తిరుమలరెడ్డి కాశిరెడ్డి, రామిరెడ్డి, రవిచెన్నారెడ్డి, చదలవాడ రమణారెడ్డి పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమమే జగనన్న ధ్యేయం



ప్రచారం చేస్తున్న బేగ్, స్థానిక నాయకులు

పొదిలి: మైనారిటీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగించారని, మరో మారు మైనారిటీలు అందరూ మద్దతుగా నిలవాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీ బేగ్ చెప్పారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన స్థానిక ముస్లిం నాయకులతో కలిసి ప్రచారం చేశారు. వైఎస్సార్ కల్పించిన రిజర్వేషన్ ఫలితాలను మైనారిటీలు అనుభవిస్తున్నారన్నారు. కూటమి పేరున బీజేపీతో పొత్తులోకి వెళ్లిన చంద్రబాబు నాయుడు మైనారిటీలను మరో మారు మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్, మాజీ ఎంపీటీసీ గౌసియా, నాయబ్ రసూల్, వర్షం ఫిరోజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మస్తాన్‌వలి, కరీముల్లా, రియాజ్, జిలానీ, ముల్లా జాకీర్, రోటీ యస్థాని, గౌస్ మొహిద్దీన్, సర్దార్, ఖాజా నాయబ్‌రసూల్, షారూఖ్, మదార్ వలి, నాసర్‌వలి, రబ్బానీ, మాజీ వార్డు సభ్యులు ఖాశీం, బాషా, మదార్‌వలి, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఆదరిస్తే..అండగా ఉంటారు!



ప్రచారంలో అన్నా కుటుంబ సభ్యులు

పొదిలి: జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని, మరో సారి ఆదరిస్తే పేదల మెరుగైన జీవితాల కోసం మరింత అండగా ఉంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కుటుంబ సభ్యులు కోరారు. మంగళవారం పట్టణంలోని నేతపాలెం, దాసరి గడ్డ, తూర్పుపాలెం, తహసీల్దార్ వీధి, ఓబులశెట్టివారి వీధుల్లో మంగళవారం వారు ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయటం ద్వారా మన జీవితాలను మనమే బాగు చేసుకున్నట్లు అవుతుందన్నారు. మహిళలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుండేందుకు జగనన్న అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు మరో మారు అన్ని వర్గాల వారిని మోసం చేసేందుకు ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు సంక్షేమ పథకాలు అమలు చేయరని, జన్మభూమి కమిటీల ద్వారానే మళ్లీ అవకాశం వస్తే మోసం చేస్తారని విమర్శించారు. గతంలోనే బడ్జెట్ తక్కువగా ఉండే హామీలనే అమలు చేయని చంద్రబాబు రాష్ట్ర బడ్జెట్ కంటే ఐదారు రెట్లు ఖర్చు అయ్యే హామీలను ఎలా నెరవేర్చుతారో సమాధానం చెప్పాలని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు ప్రశ్నించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్, అన్నా రాంబాబు సతీమణి దుర్గా కుమారి, కుమార్తె సౌజన్య, కోడలు అనూష, పార్టీ నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ, బండి అశోక్, సర్పంచ్ మెట్టు రమణమ్మ, మాజీ ఎంపీటీసీలు షేక్ గౌసియా, ఏడుకొండలు, వరికూటి శిరీష పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో జగనన్నకు సుస్థిర స్థానం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: ప్రజల గుండె లోతుల్లో జగనన్నకు సుస్థిర స్థానం ఉండిపోయిందని వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.సునీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలో గాంధీబొమ్మ సెంటర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడి ఇంటి వెలుగు విరాజిల్లుతున్నాయన్నారు. జగనన్న ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి వ్యాపారస్తుడి వద్దకు తిరుగుతూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ రోశిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు డి.వెంగళరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, కావేటి ఈశ్వర్‌నాయుడు, పోలేపల్లె శివ, నూర్‌బాషా పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి పద్మ

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి చెందుతుందని గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి పద్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వెంకటేశ్వరకాలనీ, రాంభూపాల్‌రెడ్డి కాలనీల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యేగా నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గోన రంజీత్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ చిలక జయమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్షావలి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, కాతా నరసింహారెడ్డి, బాలచెన్నయ్య, సునీల్‌రెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.

టెన్నిస్‌లో గిద్దలూరు చిన్నారుల ప్రతిభ

గిద్దలూరు రూరల్: నెట్‌నట్స్ ప్రొఫెషనల్ అకాడమి ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లాలో 27, 28వ తేదీల్లో నిర్వహించిన రాయలసీమ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో గిద్దలూరు టెన్నిస్ కోర్టుకు చెందిన 8 సంవత్సరాల యశోధదేవి, 12 సంవత్సరాల విభాగంలో భావనాదేవి, బాలుర విభాగంలో సయ్యద్ సాహిల్‌లు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారికి మంగళవారం స్థానిక క్లబ్ రోడ్డులోని టెన్నిస్ కోర్టు ఆవరణలో జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ డాక్టర్ జీకే మోహన్‌రెడ్డి అభినందించారు. టెన్నిస్ క్రీడలో గిద్దలూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవీ రాఘవులు, టెన్నిస్ కోచ్ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రచారం

గిద్దలూరు రూరల్: చైతన్య వేదిక వ్యవస్థాప కార్యదర్శి పుష్పరాజ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆదిమూర్తిపల్లెలో మంగళవారం గాయక బృందంతో ఎన్నికల ప్రచారం చేయించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు పాటల రూపంలో వివరించారు. చైతన్యే వేదిక అధ్యక్షుడు కొండా తిరుపతిరెడ్డి, కార్యదర్శి ఎస్ఎం బాషా పాల్గొన్నారు.